# నీ దినమును, దాని వర్తమానమును గుర్తించుట

స్నేహితులారా ! శుభోదయం ! ఒక్కక్షణం లేచి నిలువ బడుదం;

ప్రియప్రభూ ! ఈ గందరగోళ జీవితములోనుండి కొద్దిక్షణములు బయటకువచ్చి నీ వాక్యమునువిని నిన్ను స్తుతించుటకు చేరియున్నాము. వినుటకు సిద్ధపడివచ్చిన ఈ జనులకొరకై నీకు వందనములు. పరిస్థితులేలాగున్నప్పటికిని మేము నిన్ను నమ్ముచున్నాము.

దేవా ! నీ అద్భుత స్వస్థతాశక్తి కొరకును, వాగ్దానములకొరకును మేమెంతయో కృతజ్ఞులము. ఈ సాక్ష్యములు వినుచుండగా మా హృదయము లెంతగా మండుచున్నవో ! నరపుత్రుల మీదికొచ్చిన సమస్త శ్రమలను నీ కృప, వాగ్దానము, శక్తి తప్పించుచున్నది. అందుకే వీరు నీకు స్తుతి చెల్లించుచున్నారు. ఈ ఘడియకు నీవు సిద్ధపరచిన వర్తమానమును మేము వినెదము గాక ! నీ చిత్తమే అన్ని విషయములలోను జరుగుగాక ! యేసు నామమున అడుగుచున్నాము - ఆమేన్ !

మీ అందరి నిమిత్తం సంతోషించుచున్నాను. గత ఆదివారం మీరు పడినశ్రమను చూచి సహో॥ వుడ్, రోయ్ రాబర్‌సన్ తదితరులు ఈ రెండు రోజులు కష్టపడి ఈ భవనమును ఎయిర్‌కండిషన్ చేశారు. మీరు అర్పించిన కొద్ది ద్రవ్యమునే ఉపయోగించిరి. ఎన్నడూలేనంత చల్లగా ఉంది. ఈ అవకాశము కొరకై దేవునికిని మీకును వందనములు.

రోయ్‌బోర్డర్స్‌ను నేను కూర్చొంటే బాగుండునని చెప్పినప్పటికిని వెనుక కూర్చొనుటే ఆయన కిష్టమయిందను కొంటాను. ఈ సేవలో సహో॥ బోర్డర్స్ మా ప్రతినిధి అని మీరందరు ఎరుగుదురు కదా ? ఇక్కడ చేరియుండిన చాలామంది సేవకులు, అనేకమంది స్నేహితులకొరకై చాలా సంతోషించుచున్నాను.

ఇక్కడున్న మీరు సమస్త ఆలోచనను విడిచిపెట్టి వినిన వర్తమానమును ఇతరుల కందించు ఉద్దేశ్యమును కలిగి యుండుడి.

నేను ఆరిజోనాకు తిరిగి వెళ్ళిపోవాలి. ఆ తరువాత వారంలో టుక్‌సాన్‌కు పిల్లలను తీసికొనివెళ్ళి పాఠశాల్లో చేర్పించాలి. బడి ప్రారంభమువకు

రెండు వారములముందే నాభార్య అక్కడికి వెళ్ళి పిల్లల పేర్లను నమోదు చేయించాలి. ఆ తరువాత నేను మరల ఇక్కడికి వస్తాను.

ఇది నాకు విరామ సమయం. డిసెంబరునుండి జూలై వరకు బోధించాను. దేవుని చిత్తమయితే, ఏ ప్రత్యేక పిలుపు రానట్లయితే నేను కొద్ది కాలం విశ్రాంతి తీసికొని వేటాడుదును.

అయితే దేవుని పనులముందు నా పనులేమీ లెక్కకురావు. ఎల్లపుడూ దేవునికే ప్రథమస్థానం ఇవ్వగోరుదును. మీరును ఆ విధంగానే ఉండాలి. ప్రత్యేకమైన దేవునిపని లేనట్లయితే వచ్చే రెండునెలలు వేటలో గడిపెదను.

నా పనినిగూర్చి ఈ లోకంలోని వారెవరూ సరిగా అవగాహ చేసనసి కొనలేరు. ప్రభువు తన శిష్యులతో ఆరణ్యానికి వెళ్ళుదమని చెప్పాడు. ఈ భూమిమీద నా జీవితదినాల్ని తలంచుకొంటుంటే ఆ మాటయొక్క యథార్థం తెలుస్తోంది. మీరుకూడా ముసలయిన తరువాత దాని అర్థం గ్రహించెదరు. మన పాష్టరుగారు ఈ నామాటకు ఆమేన్ అని చెప్పుట మీరు వింటున్నారా? ఏబది ఏండ్లు దాటిన మనం పిల్లలవలె ఉండము కదా? మన సమయం అల్పం.

మనమిప్పుడు వినిన సాక్ష్యములు చాలా గొప్పవి. నా భార్య నిన్న వుడ్స్ ఇంటివద్ద నున్నపుడు, అల్బాబా కూటములో పాల్గొనిన వారు అక్కడ దేవుడెట్టి అద్భుత కార్యములను చేసెనో చెప్పుట విన్నదట. చాలామంది స్వస్థత నొందిరి.

లార్సన్ సోదరి తనబిడ్డను దేవునికి ప్రతిష్ఠించుటకై చికాగోనుండి ఇక్కడికి తీసికొచ్చిందని విన్నాను. ఆ బిడ్డ నీ సమయంలో ఇచ్చుటకు తీసికొని రావలెనని కోరుచున్నాను.

ఈరోజు నేను చెప్పబోవు ప్రసంగం చాలా కఠినమైనది. నేను దీనిని సిద్ధపరచుకొనే సమయంలో ఎంతో శ్రమించాను. దీనిగూర్చి ఏమి మాట్లాడాలో తెలియలేదు. బైబిలుతెరచి పునాదిమీద కూర్చొని ధ్యానిస్తూ నిద్రపోయాను. ఆ తరువాత ఉలిక్కిపడి లేచి కళ్లు నులుపుకొని కొంచెం మంచి నీళ్ళు త్రాగాను.

అది చాలా ఎండసమయం. ఎవరో నా చొక్కాలాగి మెట్టుమీద కూర్చొ పెట్టారు. ఎవరో కారులో వెళ్ళిపోతున్నట్లు కనపడితే చేయి ఊపాను. వారు కూడా నాకు చేయి ఊపినట్లనిపించింది.

గతరాత్రి కార్లో చార్లెస్టవున్ దేనికొరకో వెళ్ళాను. దేవుడు ఏదో చెప్పాలని చూస్తుంటే, సాతాను నా మార్గంలో నిలబడి దానిని అడ్డగిస్తోంది. ఆయన మార్గంలోనే నేను నిరీక్షించి ద్వారం తెరిపించాలనుకొన్నాను.

ఒక రకమగు పదార్థం తినుటవలన నిన్న నాకు జబ్బు చేసింది. నేను ఈ ఉదయం 8 గంటలకు ఒక వాక్యం తీశాను. పదేపదే దాన్ని మననం చేసికొన్నాను. చాలా ఆశ్చర్యం కలిగింది. అదే ఈరోజు మన ప్రసంగం. దానిని సాతానుడు అడ్డగించ చూశాడు.

సహోదరి లార్సన్ బిడ్డకు ప్రతిష్ట జరుగును. దేవుడా బిడ్డతోనుండి ఆశీర్వదించి సహాయము చేయుగాక !

మీరు చాలా దూరంనుండి పనులు మానుకొని వచ్చి వర్తమానం వినుచున్నారు. అవును. ఇదే అనుకూల సమయం. మరికొంత కాలానికి ఏమి జరుగునో మనమెరుగం రాజకీయ వత్తిడి లేదా సాతాను మీ మధ్యకుదూరి మిమ్ము చెదరగొట్టవచ్చు. ఏదోమాత్రం జరిగితీరును. అందుకే మనం కూడుకొనిన ఈ క్షణాలు చాలా ప్రశస్థమైనవి.

ఇపుడు హోషేయా గ్రంథములోని 6 వ అధ్యాయంనుండి కొన్ని వచనములు చదువు కొందం:

లేచి నిలువబడి ప్రార్థించుకొందం:

గ్రంథమును తాకుటకుగాని లేదా చూచుటకుగాని భూమిమీదగాని, ఆకాశముక్రిందగాని ఎవరికీ యోగ్యత లేదని మేము చదివి యున్నాము. వధించబడిన గొర్రెపిల్ల మాత్రమే యోగ్యురాలు. ముద్రలను విప్ప కలుగు అధికారము, ఆ గొర్రెపిల్లకు మాత్రమే యున్నది. నేడు మాకున్న అధికారమును, ఆ గొర్రెపిల్లకు మాత్రమే యున్నది. నేడు మాకున్న అధికారమును మేము గుర్తించెదము గాక! యేసునామమున అడుగుచున్నాము—ఆమేన్!

హూషెయ 6 వ అధ్యాయము :

మనము యెహోవా యొద్దకు మరలుదము రండి. ఆయన మనలను చీల్చివేసెను. ఆయనే మనలను స్వస్థపరచును. ఆయనే మనలను బాగు చేయును.

రెండుదినములయిన తరువాత ఆయన మనలను బ్రదికించును. మనము ఆయన సముఖమందు బ్రదుకునట్లు మూడవ దినము ఆయన మనలను స్థిరపరచును.

యెహోవాను గూర్చిన జ్ఞానము సంపాదించుకొందము రండి. యెహోవాను గూర్చిన జ్ఞానము సంపాదించుకొనుటకు ఆయనను అనుసరించుదము రండి. ఉదయము తప్పక వచ్చురీతిని ఆయన ఉదయించును. వర్షమువలె ఆయన మనయొద్దకు వచ్చును.

ఎఫ్రాయిూమూ ! నిన్ను నేనేమి చేతును ? యూదా నిన్ను నేనేమి చేతును ? తెల్లవారగానే కనబడు మేఘము ఎగిరిపోవునట్లును, ప్రాతఃకాలమున పడు మంచు ఆరిపోవునట్లును మీ భక్తి నిలువకపోవును.

కాబట్టి నేను చేసిన తీర్పులు వెలుగువలె ప్రకాశించునట్లు ప్రవక్తల చేత నేను వారిని కొట్టి బద్దలు చేసియున్నాను. నా నోటిమాటలచేత వారిని వధించి యున్నాను.

నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను. దహనబలుల కంటె దేవునిగూర్చిన జ్ఞానము నాకిష్టమైనది.

ఆదాము నిబంధన మీరినట్లు వారు నా యెడల విశ్వాస ఘాతకులై నా నిబంధనను మీరియున్నారు.

గిలాదు పాపాత్ముల పట్టణమాయెను. అందులో నరహంతకుల అడుగు జాడలు కనబడుచున్నవి.

ఇశ్రాయేలు వారిలో ఘోరమైన సంగతి నాకు ఒకటి కనపడెను.... ఇశ్రాయేలు వారు తమ్మును అపవిత్రపరచు కొనెదరు.

చెరలోనికి వెళ్ళిన నా ప్రజలను నేను తిరిగి రప్పించినపుడు ఓయూదా, అతడు నీకు కోతకాలము నిర్ణయించును.

ప్రభువైన యేసూ! నీ పరిశుద్ధాత్మద్వారా మాకు కావలసిన ధ్యానాంశమును అనుగ్రహించుమని అడుగుచున్నాము - ఆమేన్!

నేటి మన అంశము : నీ దినమును దాని వర్తమానమును గుర్తించుట

హోషేయ 6:1 లో చెప్పినట్లుగానే యెహెజ్కేలు 37వ అధ్యాయములో జరుగుచుండుటను చూడగలము. ఎండిన ఎముకలు లోయలోనుండి జీవమును పొందుటను అనగా ఉజ్జీవింపబడుటను అక్కడ చూడగలము.

మనము దృష్టిని పొందునట్లుగా యూదులు అంధులయిరి. మెస్సీయాను నిరాకరించినవారు దేశములోనుండి చెదరగొట్టబడిరి. మనము మెస్సీయాను చేర్చుకొంటిమి. ఆయన నామముకొరకు అన్యజనులలోనుండి కొందరిని ఆయన ఏర్పరచుకొనెను.

వివాహపుస్త్రీ తన పురుషుని పేరును ధరించురీతిగా ఈ సంఘమును స్త్రీ ఆయన నామమును ధరించెను. కాని అంధులగు యూదులు యేసుక్రీస్తు నామ బాప్తిస్మమును గ్రహించక పోయిరి. యూదులు బహు పాండిత్యము గలవారు. గొప్ప వేదాంత జ్ఞానులుండిరి. మనము చదివే ఈ బైబిలునే వారును చదువు చుండిరి. అయినను వారు మెస్సీయాను గుర్తించలేక పోయిరి. ఈనాటికిని వారు చూడలేక పోవుచున్నారు. వారు గ్రుడ్డివారవుదురని ప్రవచనమున్నది.

ఈ సాయంకాల వర్తమానమును ఈనాటి సంఘము తృణీకరించునని, చూడజాలరని ప్రవచింపబడెను. ప్రకటన 3లో ఈ సంఘము గ్రుడ్డిదనియు, దిగంబరి అనియు వ్రాయబడెను. ఈనాడు సంఘపు స్థితిని గుర్తించండి! లవొదికయ సంఘము దిగంబరిది. తాను దిగంబరినని అది ఎరుగుట లేదు.

దేవునికి మనమెంతో కృతజ్ఞత చెల్లించాలి. ఎందుకనగా ఎన్నో గొప్ప సంగతులను ఆయన మనకు తెలియజేసెను.

అన్యులు ఆయనను చేర్చుకొనునట్లుగా ఇశ్రాయేలీయులు గ్రుడ్డివారు కాబడిరి. ఇపుడు వధువు సంఘము వెళ్ళిపోవునట్లుగా అన్యులు గ్రుడ్డివారయ్యారు. ఇశ్రాయేలు కూడా బూరలపండుగను చేసికొనును.

ఆయన మరల వారిని బ్రదికించును. ఇశ్రాయేలుకు ఆయన నిత్యజీవ మనుగ్రహించునను వాగ్దాన మున్నది.

రెండు దినములయినతరువాత ఆయన వారిని బ్రతికించును. ఇక్కడి రెండు దినములు 24 గంటల దినములు కావు. ఇవి రెండువేల సంవత్సరములని గుర్తించవలెను. ఈ మాట ప్రవచించి ఇప్పటికి 2700 సంవత్సరములయినవి. హోషేయ B. C 780 లో జీవించాడు.

వారు చెదరగొట్టబడిరి. గ్రుడ్డివారయిరి. మూడవ దినములోనికి వెళ్ళుచున్నారు. పాలస్త్రీనా నుండి వారు ప్రపంచములోకి చెదరగొట్టబడిరి. మెస్సీయాను తృణీకరించు గ్రుడ్డివారయిరి. ఇపుడు వారు బూరల పండుగకు సిద్ధమగుటకై స్వదేశములోనికి చేరియుండిరి. సంఘ మెత్తబడిన పిదప యేసుయొక్క గాయములను చూచుయూదులు విభ్రాంతితో ఈ గాయములెక్కడయినవని అడిగెదరు. నా స్నేహితుల ఇంట్లోనే ఈ గాయములయినవని ఆయన చెప్పును. వారు కుటుంబములతో ప్రత్యేకింపబడి జ్యేష్టకుమారుని కోల్పోయిన ఇంటిలోనివాడు దుఃఖించునట్లుగా దుఃఖింతురు వధింపబడిన బలిపశువుకొరకు దుఃఖించుటయే బూరల పండుగలోని ప్రాధాన్యత.

వారు తమ మాతృభూమిని చేరిరి. ఏడుబూరలు ధ్వనించి వారిని సమకూర్చుట ఆరవముద్రలో జరుగును. పెంతెకోస్తు పండుగతో మనము రెండువేల సంవత్సరములకు చేరాం.

మూడవదినమున ఆయన వారిని స్థిరపరచును. వారు ఆయన సముఖమందు బ్రతికెదరు. వాగ్దానం చూశారా? ఖచ్చితంగా ఆ ఘడియ గోడమీద వ్రాయబడినది. నేడు మనం ఆ ఘడియలోనే జీవిస్తున్నాం.

మొదటిసారి ఆయనను తృణీకరించిన యూదులు ఇపుడు వారి పరిహారమును గుర్తించి బూరల పండుగను చేసికొనుటకై నిరీక్షించుచున్నారు. అంతా సమకూడి జరుగుచున్నది.

ఒక సువార్తికునిగా నాకు వధువు ఎత్తబడుటతప్ప మరేమియు మిగిలి యుండుట కనిపించుట లేదు. జరిగిన దానిని గుర్తించుటకు ముందేసంఘము తీసికొనబడును. అపుడు వారు ప్రవక్తలు ప్రకటన 11వ అధ్యాయంలో చెప్పిన రీతిగా కూడుకొని బూరలపండుగను చేసెదరు. అది వారు గుర్తించి నట్లుగా రుజువు.

అయితే ఈ ముద్రలకు మధ్యలో ఎన్నుకొనబడిన 144,000 మందిని చూడగలము. ఇక్కడే మోషే, ఏలియాలు ప్రత్యక్షమగుదురు. యూదులు తమ ప్రవక్తలను మాత్రమే నమ్మెదరు. ఆప్రవక్తలు తమ సూచకక్రియల తోనే ప్రత్యక్షమయ్యెదరు. వారు చనిపోయినను వారిస్వభావము చావలేదు. నీవీలోకమును వదిలేముందు స్వభావాన్ని కల్గియుందువో ఆ స్వభావాన్నే లోకంలోకూడా కలిగియుందువు. నీవిక్కడ అబద్ధికుడవా? అక్కడను అబద్ధికుడుగానే ఉండెదవు. ఇక్కడ సందేహపరుడవా? అక్కడనూ సందేహ పరుడువుగనే ఉందువు.

స్త్రీపురుషులారా! మనమెట్టి స్వభావం కల్గియున్నామో పరీక్షించుకొ వలసిన సమయమిదే. మరణమువలన నీకు మార్పులేదు. యోసేపు, ఏలి యాలు షుమారు 2800 సంవత్సరముల క్రిందటే ఈ లోకాన్ని విడిచారు. కాని వారు తమ ప్రాచీన స్వభావముతోనే, ఆ కార్యములతోనే భువికిదిగి వచ్చెదరు. మరణంవలన నివాసంలో మాత్రమే మార్పుగాని నీ స్వభావం, విశ్వాసంలో ఆమాత్రం మార్పురాదు.

దేవుని వాక్యంపట్ల సందేహించు స్వభావంగల వ్యక్తివా? నీవు పరి శుద్ధుడివి, మంచివాడివి లేక ఇంకేదో కావచ్చు. అది నాకక్కరలేదు. వ్రాయ బడిన దేవుని సంపూర్ణవాక్యమును నీవు అంగీకరించనిచో నీవక్కడకు చేరవు. నీవేమీ బాధపడవద్దు! నీవక్కడుండవు. ఆ మొదటి పునరుద్ధాన ఉదయాన నిన్ను లేపగలిగింది దేవుని వాక్యము మాత్రమే. ఆయన మాటలోనే శక్తి యున్నది.

గమనించండి! చెడదగొట్టబడినవారు ఇపుడు చేరియున్నారు. ఇక జరుగవలసినది జీవమును పొందుటయే.

ఈ వర్తమానమును అయా దేశములవారు వినుచున్నారు. విను చున్నా ఓ సోదరుడా ? మేల్కొనవా ? పరిశుద్ధాత్మద్వారా, దైవ ప్రత్యక్షత ద్వారా నీ కళ్ళముందు కొస్తూన్న వాక్యాన్ని లేదా వర్తమానాన్ని అబద్ధ ప్రవచనమని త్రోసిపుచ్చు చున్నావా ? స్వాభావికంగాను, ఆత్మీయంగాను, అయన చెప్పినది నెరవేర్చబడి రుజువగుచున్నది.

ఇశ్రాయేలువారు తోడేళ్ళతో తరుమబడి తమ స్వదేశంలో పడిరి. చెదరిన గొర్రెలు సమకూర్చబడినవి. ఇశ్రాయేలుకు ఆశీర్వచనం తన స్వదేశంలో ఉన్నపుడే యుండును. వారిదేశము వెలుపలనుండగా వారినెన్నడూ దేవుడు దీవించలేదు. తనదేశమును విడిచిన అబ్రహాము శిక్షను పొందెను. ఇశ్రాయేలు నేడొక దేశంగా ఆవిర్భవించింది. సంఘము పిలువబడింది. ఎత్తబడు ఆయన పిలుపుకై ఎదురు చూస్తోంది.

ముద్రలు విప్పబడినవి. సర్పసంతానం, నీటిబాప్తిస్మం, తదితర వివాదాస్పద విషయాలు బయలు పరచబడినవి. ఈ యుగసంబంధ దేవత నిన్ను ఇంకా గ్రుడ్డిగా చేస్తుందా ? అయితే నీవు వీటిని అంగీకరించలేవు.

వారి ప్రవక్తలు ఈ కడవరి దినాన ప్రత్యక్షమయ్యేదరు.

ప్రవక్తలద్వారా వారిని చీల్చివేసెనని హోషేయద్వారా దేవుడు పలుకు చున్నాడు. ఆయనయొక్క ఖడ్గము రెండంచులగల వాక్యమే. దానిద్వారా ఆయన వారిని చీల్చియుండెను. తన దేశములో నుండకుండా ఆయన వారిని చీల్చివేసెను. ఆ విధముగానే ఆయన ఈ చివరి దినమున తనవాక్యము ద్వారా వధువు సంఘమును తక్కిన శాఖలలోనుండి చీల్చివేయుచున్నాడు. తక్కిన సంఘములలోనుండి తన పెండ్లికుమార్తెను బయటకు లాగి చెక్కు కొనుచున్నాడు. వారిలోనుండి బయటకు రమ్మని ఆయన తన జనులను ప్రవక్తలద్వారా హెచ్చరించుచున్నాడు.

వారు తక్కిన అన్యజనులవలె జీవించనెంచి ఒకసారి సమూయేలు నొద్దకు వచ్చారు, సమూయేలు వారితో నేను మీ ద్రవ్యము నెన్నడైనా కోరితినా ? లేక ప్రభువైన యెహోవా నామము పేరట ప్రవచించిన దెన్నడైనా జరుగక మానెనా ? అని ప్రశ్నించాడు.

లేదు....లేదు. ఆ విధంగా ఎన్నడూ జరుగలేదు. అయినను మరొక రాజును తక్కిన రాజ్యములవలె ఏర్పాటు చేయుమని వారు కోరిరి.

సంఘాల ధోరణి కూడా అదే. మేం వాక్యం నమ్ముదుం. ఈ పని చేస్తాం. ఆ పని చేయం అని చెప్తారు. అది అబద్ధం. వాక్యమే సత్యము.

సోదరుడా ఇదేమి సమయం ? బోధకుడా ఇదేమి కాలం ? నీవు జీవించుచున్న ఈ కాలాన్ని గుర్తించావా ? దాని గురుతులను నీవు చూస్తున్నావా ?

ఎక్కడనూ ఉజ్జీవం లేదు. అందరూ ఉజ్జీవంగూర్చి ముచ్చటించుకొనుచున్నారు. బోధకులు దానికొరకు మొరపెట్టుచున్నారు. ఉత్తమ శ్రేణికి చెందిన ఒక పత్రికను నేను చదువుచున్నాను. ఆ పత్రికా సంపాదకులయిన మూర్ దంపతులను నేనెరుగుదును. ఆ పత్రిక క్రీస్తు ఆగమన దూత. దానిని మించిన పత్రిక లేదనే చెప్తాను. ఆ పత్రికలో మూర్ దంపతులు ''ఉపవాసముండుడి ! ప్రార్థించుడి ! బూర్వధ్వని చేయుడి'' అను వ్యాసం వ్రాశారు. అవును ! అది వాస్తం ! ఒక గొప్ప కార్యం జరుగబోతోంది. ఇక ఆలస్యంలేదు. ఉపవాసముండుడి ! ప్రార్థించుడి !

ఎందుకు వారా విధంగా మొరపెడుతున్నారు ? ఒక గొప్ప మేల్కొలుపును వారు చూడగోరు చున్నారు. అది జరుగునని వారు విశ్వసిస్తున్నారు అయితే ప్రక్కన జరుగుచున్న దానిని గుర్తించకుండా భవిష్యత్‌కోసం ఎదురు చూస్తున్నారు.

పూర్వదినాల్లోనూ ఇదే జరిగింది. మెస్సీయా వచ్చునని వారు నమ్ముచున్నారు. అయితే ఆయన వారిముందుకొచ్చి మాట్లాడుచూ ఉన్నప్పటికి విశ్వసించలేదు. ఆయనకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై వచ్చిన యోహానునుకూడా నమ్మలేదు. అతని శిరస్సును కోసి చంపారు. మెస్సీయాను సిలువకు కొట్టారు. హోషేయ చెప్పినట్లుగా వారు గ్రుడ్డివారయ్యారు.

హోషేయతో మాట్లాడిన ఆత్మయే ఈ చివరికాల సంఘమునుగూర్చి యోహానుద్వారా మాట్లాడినది. ఈ సంఘము గ్రుడ్డిది, దిగంబరిది, ఆయనను బయటకు నెట్టివేయునది అని ఆతడు ప్రవచించెను.

యోహాను ప్రవచనముల నెరవేర్పును ఈ జనులు చూడలేకపోవు చున్నారు. ఇంకా ఏదో జరుగునని ఎదురుచూస్తున్నారు. ఆ వెనుకటి యూదులవలె ఈ గ్రుడ్డి లవొదికయు తన సంపదతో, వేదాంత జ్ఞానంతో, సంఘకొట్లాటలతో ప్రవచన నెరవేర్పును గ్రహించలేకపోతోంది. యూదులు యోహానుపట్ల ఎంత శత్రుత్వం చూపించారో చూడండి ! వారు ఎదురు చూస్తున్నామని చెప్పుకొనిన యేసుపట్ల ఎంతద్వేషం చూపారో చూడండి !

ఈ దిక్కుమాలిన నీచపు, గ్రుడ్డి లవొదికయ తన సంగతిని కానక విర్రవీగుచున్నది. ధన గర్వం, విద్యగర్వం, పాండిత్యగర్వం ఎక్కుపై పోయి వర్తమానాన్ని వినలేకున్నారు. ఈ భూమిమీద నుండగా యేసునెట్లు తృణీకరించారో అదే రీతిగా నేడు జనులు తృణీకరించు చున్నారు.

నోవహు దినాల్లోని జనులు ఓడలోనికి వెళ్ళకపోవుటకు కారణము వారు అతనిని, వర్తమానమును గుర్తించకపోవుటయే. వారు జీవించు చున్న కాలాన్ని వారు గుర్తించక నశించారు. దేవుడు తానుచెప్పిన విధంగా పాపముకు శిక్ష విధించుననా్న సంగతిని మరచారు. భూమిపై నుండకుండా తుడిచివేతునను ఆయన మాటను జ్ఞాపక ముంచుకోలేదు. అప్పటివలెనే ఇప్పుడును జరుగనై యున్నది సుమా ?

నోవహును గౌరవించుటకు బదులుగా అతని నొక అడవి మృగంలా చిత్రీకరించారు. అతడు పవిత్ర అని వారునమ్మలేదు. ఆ దినాన నోవహును ఎంత ఉన్మాదిగా చిత్రీకరించి అవహేళన చేశారో యేసే తాను ఈ భూ మ్మీద నుండినపుడు చెప్పెనుగదా ! వారా దినాన్ని, గురుతును, వర్త మానాన్ని, వర్తమానికుని గుర్తించకుండా అతనిని ఎగతాళి చేశారు.

ఇశ్రాయేలు తన స్వభూమి చేరింది. ఇదే వర్తమానం ! సోదరుడా ! ఎక్కడ మనం ఉన్నామో, ఏదినాన మనం జీవిస్తున్నామో చూడు !

ఆ రోజును వారు గుర్తించలేదు. ఈ రోజునుకూడా నేటి జనులు తమ సైన్సుజ్ఞానం వలన, విద్యార్జనవలన, వేదాంత శిక్షణవలన గ్రుడ్డివారై గుర్తించలేకపోవుచున్నారు. ఆరోజున వారినికూడా ఇవే గ్రుడ్డివారిని చేశాయి. ఇదేదో సామాన్య వర్తమానం అని పెదవి విరుస్తున్నారు.

నోవహుకు సైన్సుతో సంబంధం లేదు. ఆతనికి విద్యలేదు. ఆతడొక సామాన్య రైతు. అందుకే ఆతని వర్తమానం చదువరుల కెక్కలేదు. ఈ రోజునకూడా అంతే ! దేవుడు ప్రజలను సామాన్య పద్ధతిలోనే పిలచును. వర్తమానంలో భేదంతప్ప దేవుడు ఒకడే ! ఇది దేవుని మాట అని నమ్మండి !

నోవహును వారు వెక్కిరించారని యేసు చెప్పెను. ఆ దినమునచేసినట్లుగానే ఆయన రాకడకు ముందును జరుగును. అందుకే ఫరో సముద్రంలో మునిగి చచ్చాడు. జరుగుచున్న దానిని గుర్తించలేదు. బానిసలతో గొప్ప కట్టడాలు కట్టవలెననే ఆలోచనతో మునిగి పోయాడు. ఆ శాస్త్రీయ యుగంలో, విజ్ఞానం అందిస్తున్న వింతలలో మిళితమైపోయి తనకివ్వబడిన తరుణం వృధా చేసికొనెను. దేవుని వర్తమానంతో వచ్చిన ప్రవక్తను అరణ్యంలోనికి పంపేశాడు. దేవుని వాగ్ధాన వాక్యాన్ని గుర్తించియుంటే నశించెడివాడు కాడేమో !

ఈ ఘడియ కనుగ్రహింపబడిన దేవుని వాగ్ధాన వాక్యాన్ని నేటి సంఘాలు గుర్తించినచో నాశనమునుండి తప్పించబడును. నేటి అమెరికా తన రాజ్యాంగమును పూర్తిగా గుర్తించినదయితే పాఠశాలలనుండి బైబిళ్ళను, దేవునిపేరిట ప్రమాణాలను, నాణములమీద దేవునిపేరును తీసువేసియుండెడిదేకాదు. ఇది గ్రుడ్డిదైపోయింది, ఈ ధ్యేయాలను సాధించుట కోసం తమ ఆసువులుబాసిన ఆమర వీరుల్ని ఇది గుర్తించుటలేదు.

అయితే ప్రవక్తల రక్తమును దేవుడు మరువడు. నేటిమన సువార్తకు వారు వెల చెల్లించారు. వేలకొలది మందిని సింహాలు తినేశాయి, రంపాలతో కోయబడిరి. కాల్చబడిరి, సిలువ వేయబడిరి,దేవుడువారినిగుర్తించాడు సంఘం తన ప్రవక్తలను మరిచిపోయింది, వారి అవసరంలేదని చెప్పు కొంటున్నారు, అయితే దేవుడు వాక్యంద్వారా తన ప్రజలను చెక్కు చున్నాడు, ఈ రోజున అది ఏదోఒక పాత పద్ధతిలా కనిపిస్తుంది. వారి పరిస్థితి బహు ఘోరం। గుర్తించలేని పరిస్థితి। అందుకే వారు గ్రుడ్డివారని, వస్త్రము లేనివారని, నీచులని ప్రవక్త తెలియ చేయుచున్నాడు.

తన దినమున కివ్వబడిన దేవుని వాక్య ప్రత్యక్షతను, దేవుని పిలుపును మోషే గుర్తించెను, తానేమై యుండెనో, వాగ్ధానము ద్వారా ఏమి చేయ

నై యుండెనో అతడు గ్రహించెను. అందుకే ఎవ్వరేమి చెప్పినను విన లేదు. యాజకులు, ఫరో ఇతర అధికారులు తనతో ఏకీభవించక పోయినప్పటికిని దేవుడు తన కందించిన సందేశమునుగూర్చి సిగ్గుపడలేదు. ఆ పొదలో అగ్ని స్తంభము తనను పిలచినపుడు, తనను ఇశ్రాయేలీయులను విడుదల చేయు పనికి ఏర్పాటు చేసిన సంగతి దేవుడు చెప్పినపుడు మోషే తనను తాను గుర్తించుకొనెను. ఆ మహారాజు బెదరింపులకు వెరవలేదు. దేవుని మాటప్రకారమే ఆ ప్రజలను వెలుపలికి తెచ్చుటకై నడుం కట్టెను.

నిర్గమనమునకు జనులను సిద్ధం చేసెను. ఎప్పుడు. దేవుని వాగ్దానం బయలు పరచ బడినపుడు, తన వేదాంత ప్రతిభతో, తనశిక్షణతో ఒకరోజు పరుగెత్తాడు. నేను ఉన్నవాడనను దేవుని మాట ఆతనికి ప్రత్యక్ష మయింది అతని ఆలోచనల్లో ఆ ఫరో కనపడలేదు. దేవునికి మాత్రమే ఆతడు భయపడెను. ప్రజలమాటలు ఆతని నెన్నడూ కలవర పరచలేదు. దేవునిని అపార్థం చేసికొంటానేమో అనేభయం మాత్రమే ఆతని కుండెను. ఎందుకనగా ఆతడు దేవుని వాగ్దానమును గుర్తించెను.

ఎందుకూ పనికిరాని తాను ఎలా అక్కడికి వెళ్ళగలనని ప్రశ్నించెను. అయితే దేవుని వాక్య ప్రత్యక్షతనా గుర్తించగానే రాజాజ్ఞకు జడియలేదు. ప్రజలను వెలుపలికి రప్పించుటకై ధైర్యంగా సిద్ధపడెను.ఈ రోజున నీవునూ నీ స్థానమును గుర్తించుము।

దేవునివలననే ఇది జరిగిందని యోబు గుర్తించలేదు. ఈ శోధనలు నిన్ను శిక్షించుటకే వచ్చినవని సాతాను నీకు చెప్పును. మోషేవలె యోబు కూడా దర్శనం చూచేవరకు గుర్తించలేక పోయెను. మండుచున్న పచ్చని పొద మోషే కండ్లు తెరచింది. మరణించిన మానవుడు తిరిగి బ్రదుకునా అని యోబు ప్రశ్నించెను. చెట్టు నరకబడి తిరిగి చిగుర్చును కాని ఊపిరి విడిచిన మనిషి దూళిగా మారిపోవును. ఆతని కుమారులువచ్చి ఆతని కొరకు రోదనము చేసినను ఆతడెరుగడు. నీ ఉగ్రత దాటిపోవు వరకు నన్ను గోతిలో దాయుమని యోబు పలికెను.

యోబుకు మానవుని గూర్చి సందేహం వచ్చినది. పాతిపెట్టబడిన మానవుడు ఏమవుచున్నాడు ? ఇదే ఆతని ప్రశ్న. సృష్టికి మరలా జీవం

ఉంది కాని మానవుని సంగతేమిటి ? యోబుకు దేవునిపట్ల ప్రగాఢ విశ్వాస మున్నది. కాని మానవునికేం జరుగుతుందో తెలియని స్థితిలో యుండెను.

కాని ఒకరోజు ఉరుములు ఫెళ్ళున సింహగర్జన చేశాయి. మెరుపులు మెరవ సాగాయి. మహాసుడిగాలిలోనుండి దేవుని ఆత్మ యోబు ప్రవక్త మీద కొచ్చినది. పాపియగు మానవునికి పరిశుద్ధుడగు దేవునికిమధ్య ఒక వంతెన ఏర్పడినది. అప్పుడాతడు "నా విమోచకుడు సజీవుడు. ఈ చర్మమును పురుగులు తినివేసినప్పటికిని, నేను శరీరముతో నా దేవుని చూచెదను" అని ధృఢంగా పలికెను. పునరుద్ధానమును ఆతడు గుర్తించాడు.

గాడిద తనతో మాట్లాడేవరకు బిలాము దేవదూతను గుర్తించలేక పోయాడు. తన మార్గంలో దేవదూత నిలచి యున్నదని ఆతడెరుగక పోయెను. డబ్బుకోసం తన వరమును అమ్ముకొనుటకు వెళ్లుచున్న బుద్ధి బోధకుని హెచ్చరించుటకై దేవదూత మార్గమధ్యంలో నిలచినది. మానవ స్వరంలో మాట్లాడిన గాడిదను, దేవుని దూతను బిలాము గుర్తించాడు. తన మార్గమునుండి తప్పించుటకై వచ్చిన సంగతిని గ్రహించాడు.

ఓ ! బుద్ధిశాలుల్లారా ! మూగ గాడిదను ఒక వ్యక్తిని బాగుచేయు టకు దేవుడుపయోగించుకొనగా ఒక మానవుని దేవుడిపుడు వాడుకొనడా ? దేవుని వాక్కుతో వచ్చిన మీకాయా ప్రవక్తను అహాబు గుర్తించియుండి నచో నశించి యుండెడివాడుకాడు.

నాల్గువందలమంది ప్రవక్తలు అహాబుకు అనుకూలంగా ప్రవచించారు వారికి రాజు అండదండలున్నవి. అదొక గొప్ప గుంపు.

అయితే దేవుని నిజప్రవక్తయైన ఏలియా లేచి "అహాబూ ! నీ రక్తం కుక్కలు నాకునని ప్రవచించాడు. ఏలియా ఆతరం వారికి మతిపో గొట్టు కొనిన వానిలా కనిపించాడు.

ఆ మానవులచే తయారయిన ప్రవక్తలు, "తంత్రిమైన అహాబూ ! వెళ్ళుము ! దేవుడు నీతోకూడ వచ్చును. ఈ భూమిని దేవుడు ఇశ్రాయేలు కిచ్చునను వాక్యమున్నదికదా, తప్పక దేవుడు నిన్ను నడిపించును. వెళ్లు" మని నొక్కి ప్రవచించారు.

అహాబువలెనె పాపంలో చిక్కుకొనిన యెహోషాపాతు సంగతులను మరోకోణంలో చూడగోరెను. అందుకే అతడు "మరొక ప్రవక్త యున్నాడా?" అని ప్రశ్నించెను.

అందుకతడు "ఇక్కడొకడున్నాడు కాని ఆతనంటే నాకసహ్యం. ఆతడెప్పుడూ నన్ను ద్వేషిస్తూ యుంటాడు" అన్నాడు.

దేవుడు ప్రవక్తతోనే తనప్రజలను చీల్చును. అహాబు మహారాజు. ఆ ప్రవక్తల వేదాంత కళాశాలకు అతడే పోషకుడు. ఆతడొక గొప్ప విశ్వాసిగా పిలువబడు చున్నాడు. ఆతనికి మరికిగా కనిపిస్తూన్న మీకాయా అసహ్యంగా నున్నాడు. యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడను మీకాయాను తిరస్కరించుటే అహాబు చేసిన పెద్దతప్పు.

ఓ జనులారా! మీరు జీవిస్తున్న యుగాన్ని గుర్తించండి! వాగ్ధానం వైపు చూడండి. సంభవాలను గ్రహించండి!

ఈ సంఘాలు ఎందుకు ద్వేషింపబడుచున్నవో గుర్తించినచో, విశ్వాసులు ఎందుకు బయటకు పోవుచున్నారో గుర్తించినచో, ఐగుప్తునుండి, ఇశ్రాయేలీయులు బయటకు వచ్చిన రీతిగా, ఈ సంఘాలనుండి, సభ్యులెందుకు వెలుపలకొచ్చు చున్నారో గుర్తించినచో తప్పక ఉగ్రతనుండి తప్పింపబడును. ఆయనద్వారా, ఆకర్షింపబడిన వారందరూ తిరిగి ఆయన యొద్దకు తమశాఖలను వీడి వచ్చుచున్నారు. తండ్రి అనుగ్రహించితేనేగాని ఎవరునూ నాయొద్దకు రారని యేసుచెప్పెను. గోడమీది చేవ్రాతను చూచియూ ఈ జనులు గుర్తించుట లేదు.

మాలాకీ 3లోని ప్రవచనమును యూదులు గుర్తించక పోయినందున మెస్సీయాను పోగొట్టుకొనిరి. మార్గము సిద్ధపరచు వర్తమానికుని వారు విస్మరించారు. అయితే వారుమాత్రం తాము మెస్సీయాకోసం నిరీక్షిస్తున్నామని చెప్పుకొంటున్నారు.

ఈరోజునకూడా అదే జరుగుతోంది. సంఘాలు ప్రార్థించుచున్నవి. ఉపవాసముంటున్నవి. గొప్పకార్యాలు చేయుటకై కూడుకొని ప్రార్థించుద

రండని పిలుచు కొంటున్నవి. అయితే ఆ జరిగే గొప్ప సంఘటనను ఎదు ర్కొనే సిద్ధపాటు వారికి లేదు.

బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చాడు. ఆ యూదులు పితృ పారం పర్యాచారాలను, వారి సునగోగులను ఖండించాడు. విద్యలేనివానిగా అర ణ్యంలో నుండి వచ్చాడు. నేటి పాస్టర్లకుండే గౌనులు, నిలువటంగీలు ఆత నికి లేవు. ఆతనికి వేదాంత పరిచయం లేదు. మెస్సీయా రానున్నాడను ప్రవచనం ఒక్కటే ఆతడు కల్గియుండెను. మెస్సీయా మనమధ్య నిలచి యున్నాడని ఆతడు చెప్పినపుడు అందరూ యోహానుకు పిచ్చి పట్టిందను కొన్నారు. ఎందుకనగా ఆయన వారు గొప్పగా చెప్పుకొనుచున్న పాఠశా లల్లో నుండి రాలేదు. ఆయన చాలా గొప్ప వ్యక్తిగా, హడావిడితో వస్తాడని వారనుకొన్నారు. గోడమీద చేవ్రాతను వారు చూడలేదు. వారొక గొప్ప వ్యక్తికొరకు చూస్తున్నారు. ఆ వ్యక్తి వారిమధ్యనే నిలిచాడు. ఆయన కొరకే చూస్తున్నామని చెప్పుకొనుచున్నా ఆ జనులు ఆయనను గుర్తించ లేకపోయారు.

లోకంలోని అన్యులతో యూదులు తిని త్రాగుచూ కలిసిపోయిన రీతిగా ఈ అన్యులవొడికయు యుగపు శాఖలు లోకంతో సాంగత్యం చేయుచూ గ్రుడ్డి వారయిరి. ఈ విధంగా జరుగునని ముందే ప్రవ చించాడు.

ఇశ్రాయేలు తమ గురుతును గుర్తించి యుండినచో మెస్సీయా రాకడ చేరువలోనే ఉందని గ్రహించెడి వారే.

శిష్యులు యేసుతో " ఏలియా మొదట వచ్చునని ఈ యాజకు లెందుకు చెప్పుచున్నారని " ప్రశ్నించారు.

అందుకు యేసు " ఏలియా ఎప్పుడో వచ్చెను గాని వీరాసంగతి ఎరుగరు. ఆతనిని వీరు చంపిరి. లేఖనములు చెప్పినట్లుగానే వారు ఏలి యాకు చేసిరి " అనెను,

వారు చేయుచుండిన కార్యములను గూర్చి వారిని ఖండించినపుడు, దుష్క్రియులు చేయు ఆ జనాంగమును చూచి ఓ సర్ప సంతానమా!

ట వేషధారులారా! అని గద్దించినపుడు, రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధిచెప్పిన వాడెవడు? హెచ్చరించినపుడు, గుర్తించలేకపోయారు. అబ్రహాము సంతానమని చెప్పుకొనుచున్న ఆ జనాంగమును చూచి, యోహాను " ఈ రాళ్ళ ద్వారా దేవుడు అబ్రహాముకు పిల్లలను కలుగ చేయునని " చెప్పెను. వారి ఆలోచనను యోహాను నిరర్ధకం చేశాడు. అయినా వారిలో జాగృతి కలుగలేదు. నిద్రాణ స్థితిలోనుండి వారు లేవలేక పోయిరి.

లోక ఆలోచనను నీలోనుండి తీసివెయ్. నీవే గొప్పవాడవనియు, నీ సభ్యులే చక్కని వారనియు అనుకోవద్దు. దేవుడు తన వాక్యమును నెరవేర్చుకొనుటకు వేశ్యలను, వీధుల్లో తిరిగేవారిని, త్రాగుబోతులను! జూదరులను లేవనెత్తగలడు. ఆయునకాసామర్థ్యమున్నది. ఆయున దేవుడే.

గ్రుడ్డిశాఖలు, గ్రుడ్డి ఇశ్రాయేలు ఆ విధముగానే ఉండునని ప్రవచించుట జరిగినది. ఈ లవొదికయు యుగము ఒక వర్తమానమును చేర్చుకొనుటకు నియమించ బడినది. మలాకీ 4 లో ఆ విషయాన్ని చదువగలం, కాని వారు దేనికొరకు చూస్తున్నారు? మాశాఖద్వారా ఆ వర్తమానం ఉత్పత్తి యగునని తలంచుచున్నారు. మా ద్వారా రానిచో ఆ మాట అబద్ధం అని ఈ సంఘశాఖలు అనుకొనుచున్నవి. ఆ దినాన యూదులుకూడా అపనినే చేశారు. అది వచ్చింది. వెళ్ళిపోయింది కాని వారు ఎరుగకపోయిరి పొల్లు తప్పిపోకుండా వాక్యం నెరవేరినది కాని వారు గుర్తించలేకపోయిరి. వారేమి చేయుదురని వ్రాయబడినదో ఆ ప్రకారమే వారు చేశారు. మనుష్య కుమారునికికూడా వారావిధముగానే చేయుదురని యేసుకూడ చెప్పెను. ఆయనను విసర్జించారు.

మలాకీ 4 లో చెప్పబడిన వాగ్దాన లేఖనము ప్రకారమే ఈ అన్యజను దినములలో జరుగుచున్నది. లేఖనములు ఆత్మ ప్రేరేపణద్వారా వ్రాయబడినవి. అవి నెరవేరకుండా అడ్డగించునదేదియు లేదని యేసుచెప్పెను.

సమస్తమును నెరవేరును. యేసు జరుగునని చెప్పినట్లుగానే ఇప్పుడు మన కండ్లముందు జరుగుచున్నది.

తిరిగి రప్పింతునని ఆయన చెప్పెను, శాఖల్లో ఉన్న సోదరులారా వినండి ! ఆదిలోనుండిన పెంతెకోస్తు పండుగను ఆయన తిరిగి రప్పించును ఇశ్రాయేలీయుల బూరల పండుగకు ముందుగానే అది జరుగును. తండ్రుల విశ్వాసమునకు పిల్లలను త్రిప్పుమనని మలాకీ 4 లో వ్రాయబడెను.

ఇశ్రాయేలీయులు తమ వాగ్దాన గురుతు అయిన మెస్సీయాను గుర్తించి యుండినచో నేడుండిన స్థితిలో వారుండెడివారు కారు. అయితే వారా పనిని ఎందుకు చేయలేదు ? వారు చేయరని దేవుడు చెప్పెను కనుక. ఎంతమంది నమ్ముదురు ? నమ్మినవారు ఆమేన్ చెప్పండి ! వారు నమ్మరని దేవుడు చెప్పెను. ఆ దేవుడే ఈ లవొదికయ సంఘపు స్థితి ఈ విధముగా నుండునని పలికెను. అదే ఇపుడు వారి యెదుట నున్నది.

మనుష్యకుమారుని గురుతయిన మెస్సీయాను వారు గుర్తించలేదు. ఆయన మనుష్యకుమారుని నామములో వచ్చెను. పెంతెకోస్తు కాలములో ఆ దేవుని కుమారుడు పరిశుద్ధాత్మని నామములో యుండెను. వెయ్యేండ్ల పాలనలో ఆయనే దావీదు కుమారునిగా పిలువబడును. ఒకేదేవుని ముగ్గురు కుమారులు. ఎన్నిపేర్లు పెట్టుకొని పిలువబడినప్పటికిని ఒకేదేవుడు మూడు కార్యాలయాల్లో ఉన్నాడు.

తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు ముగ్గురు దేవుళ్ళు కారు. గాని ఒకేదేవుడు విభిన్న కార్యములలో మూడు కాలములలో ప్రత్యక్షమాయెను. కాని నేటి ఆచారములతో గ్రుడ్డివారు కాబడిన వీరు ఆనాటి అంధులవలెనె చూడలేక పోవుచున్నారు. ఇక వారెన్నడూ చూడలేరని యెహోవా సెల విచ్చుచున్నాడు. గుర్తించుకొనండి. యెహోవా ఈలాగు సెలవిచ్చు యోహాను తదితరులవలెనె నేను ఈమాట పలుకుచున్నాను. అయితే బయటకు వచ్చువారు త్వరగా ఆయత్తపడాలి ! ఓ దేవుని గొఱ్ఱెపిల్లా ! దేవుని స్వరం విను ! " నా గొర్రెలు నాస్వరం వినును. "

బావినొద్దనున్న స్త్రీ తనదినమును మెస్సీయా గురుతునుబట్టి గుర్తించినది. ఆమె చెడుస్థితిలో నుండెను. ఆ పాతసంఘాల ధోరణిలో తానుకొట్టుకొని పోయి బుద్ధిహీనురాలుగా మారదలచు కొనలేదు. వారు ఇష్టాను

సారంగా జీవిస్తున్నారు. ఆ గుంపులో ఆమెకు విశ్వాసం లేదు. ఒకదినము వచ్చునని ఆమె ఎరుగును. ఆమె బావియొద్దకు బయలుదేరి వెళ్ళినది. అక్కడ ఆమెయొక్క హృదయతలంపులను, చేసిన, చేయుచున్న, పాపములను వెలుగులోనికి తెచ్చిన యేసునుచూచి, "అయ్యా! నీవొక ప్రవక్తవని అనుకొనుచున్నానని" నాలుగేండ్లనుండి ప్రవక్త అంటే ఎరుగని ఆమె అన్నది. "మెస్సీయా వచ్చినపుడు అన్ని సంగతులను తెలియచేయునని" ఆమె పలికినది.

"నేనే ఆయనను" అన్నాడాయన.

ఆమె గుర్తించినది. మరేమీ ప్రశ్నించలేదు. రుజువు కావలెనని ఆమె అడగలేదు. ఎందుకనగా ముందే రుజువు దొరికిపోయినది. మెస్సీయా వచ్చునపుడు ఏమి జరుగునో అది ఆమె యెడల జరిగిపోయినది. వాక్యమును బట్టి ఆమె గుర్తించినపుడు, మనము ఈ సంధ్యా వెలుతురును నేటి గురుతును గుర్తించలేమా? మెస్సీయా వచ్చినపుడు ఈ విషయములను తెలియచేయును. ఆమె పలికినది.

అందుకాయన "నీతో మాట్లాడు చున్నవాడాయనే" అనెను.

ఆమె వెళ్ళి ప్రజలలో "వచ్చి చూడుడి ఈయన మెస్సీయాకాడా?" అన్నది. ఆమె విశ్వాసము స్థిరమయినది. ఆమె తన దినమును గుర్తించినది.

ఆ హెబ్రీయుడైన నతానయేలుకూడ ఆ విధంగానే చేశాడు. వాగ్దానము చేయబడిన మెస్సీయా గురుతును ఆతడు చూచిన వెంటనే యాజకుల మాటలను ఒక మూలకు త్రోసేశాడు. ప్రజలు సంఘాల్లోనుండి పోవుటచూచి యాజకులు బహువేదన చెందారు. "ఎవరైనా యేసు కూటాలకు వెళ్ళితే వెంటనే మా మతశాఖల్లోనుండి మిమ్ము బహిష్కరిస్తాం" అని ప్రకటన చేసియుందురు.

ఈరోజునకూడ అదే ప్రకటన వినిపిస్తోంది. ఆయన కూటాలకు హాజరయినట్లు మాకు తెలిసినచో వెంటనే నిన్ను మా సంస్థలోనుండి బయటకు పంపేస్తామని బెదరించుచున్నారు.

ఆ గ్రుడ్డివానిని జ్ఞాపకం చేసికొనండి. ఆతని తల్లిదండ్రులు ఏమియూ ప్రత్యుత్తర మీయలేదు. వారు ఆ మతశాఖలకు జడిసి చెప్పలేదు. ఎందుకనగా ఎవరైనా యేసును చూచుటకు వెళ్ళినచో, లేదా ఆయన బోధవినుటకు హాజరయినచో అట్టివారు వెలివేయబడుదురు. అయితే ఆ గ్రుడ్డివాడు తనను గూర్చి చెప్పుకొనుటకు జడియలేదు. వాడు ఒకప్పుడు గ్రుడ్డివాడే కాని ఇప్పుడు దృష్టిని పొందాడు.

నేనొకపుడు అంధుడునే. కాని ఇపుడు చూడకలుగుచున్నాను. ఈ విషయాలేమీ నాకు తెలియవు గాని పరిశుద్ధాత్మ వీటన్నిటిని తెలియచేసెను. ఆ మతశాఖలను విడిచిపెట్టండి !

''నేను పైకెత్తబడినప్పుడు సర్వశరీరులను నా యొద్దకు ఆకర్షింతును'' యేసు చెప్పగా సతానుయేలు గుర్తించాడు.

మోషేకూడా అదనపు స్థానాన్ని గుర్తించాడు. ఎందుకనగా అది లేనార్థం మోషేకు అనేక చిక్కు ప్రశ్నలున్నవి. అయితే దేవుడు మోషేతో "నేను నీకు తోడైయుందును'' అని చెప్పెను. ఐగుప్తులోని జనులయెదుట ఆశ్చర్యకార్యములను సూచక క్రియలను చూపించుట మాత్రమే కాదుగాని ఏర్పాటుచేసికొనిన ఆగుంపు ఎదుట దేవుడు మోషే పరిచర్యను, ఆతనిసేవను రుజువుచేసెను. ఆ దేశమునుండి వెలుపలకు తీసికొనివచ్చిన మోషేతో ఆ అగ్ని స్తంభము తిరిగి సీనాయి పర్వతముపై మాట్లాడినది. ఆమేన్ ! దేవునికి మహిమ ! ఇది నా జీవితముకంటె మిక్కిలి విలువైనది.

నెమ్మదిగా ప్రాకిపోవుచున్న నా జీవితంలో ఈ భూమిమీద జరుగుచున్న ఎన్నో అవినీతి క్రియలను, అమానుష కృత్యాలను చూచాను. ఈ జరిగిన సంగతులను చూస్తోంటే నా హృదయం గంతులేస్తోంది. భూమిమీది ఈ నా గుడారం శిథిలమయితె వేరొక నివాసం అవతల కాచుకొని నాకొరకు చూస్తుందని నేనెరుగుదును. అందుకే ప్రజలను ఈ లోకకార్యాల్లోనుండి వెలుపలకు లాగాలని ప్రయత్నించుచున్నాను. అగ్ని స్తంభముతో దేవుడు తన్ను రుజువు చేసుకొంటూన్న ఈసమయంలో దేవుని వాక్యం ద్వారా నేఅకులను చీల్చవలెనని ఆరాటపడుతున్నాను. అగ్ని స్తంభ ప్రత్యక్షతను

పందలకొలది, వేలకొలదిమంది చూచారు. కెమెరాలుకూడా ఈ సంగతిని రుజువు చేస్తున్నాయి.

చెడు ఉద్దేశాలతో అనుకరణలు చేసేవారు బయలుదేరారు. మోషే దినములలోకూడా వీడు లేచి, మోషే చేసిన కార్యములే చేశారు. మోషేను దేవుడు వారినుండి వేరైపొమ్మని చెప్పాడు. వారిని దేవుడు మ్రింగేశాడు. ఈరోజునకూడా అట్టివారు బయలుదేరారు. వారు డబ్బును కూర్చుకొనే ప్రణాళికలతో ఈ విధంగా తయారయ్యారు.

అయితే మోషే వారిని విడిపించుటకై పంపబడిన దేవుని మహాప్రవక్త వారు ఆ సంగతిని గుర్తించారు. ఆ గురుతులను వారు గ్రహించిరి. ఆతడే నిజంగా దేవుని వాక్య ప్రత్యక్షతయై యుండెను.

ఆ విధంగానే వాక్యవాగ్దానమయిన యేసు ఆ సమరయ స్త్రీకి ప్రత్యక్షమయ్యాడు. వాక్యపు భాషాంతరము యేసే. ఆయన జీవితము వాక్యమును తర్జుమా చేసినది.

ఈ ఘడియ కివ్వబడిన వర్తమానమును నీవు చూడవా ? మనమెకచడున్నామో గుర్తించావా ? వాక్యములోని వర్తమానమే మనమెచ్చట నున్నామో తేటతెల్లము చేస్తున్నది.

ఒకసారి యేసు ఒలీవ కొండపై కూర్చొని ఓ యెరూషలేమా ! యెరూషలేమా ! అంటూ విలపించాడు. ఎన్నోసార్లు నిన్ను కీడునుండి తప్పించానే. అయితే నీవు చేసిన దేమిటి ? ఓ యెరూషలేమా ! నీవు ప్రవక్తలను చంపితివి. నేను పంపిన నా జనుల రక్తం నీవు బలికించావు. నీవు నీదినమును గుర్తించి యుండినచో ఎంతో బాగుండేది. కాని ఇపుడు అంతా అయిపోయింది. చాలా దూరమైంది. ఓ వేశ్యసంఘమా ! ఈ దినాన నిన్ను చూచి కూడా పరిశుద్ధాత్ముడు ఆ విధంగానే విలపించుచున్నాడని గుర్తించావా ? నీ వద్దకు పంపబడుచున్న వర్తమానములను నీవు నీ సంఘశాఖా సిద్ధాంతాలతో చంపుచున్నావు. నిన్నుచూచి పరిశుద్ధాత్ముడు కన్నీరుకార్చుచున్నాడు.

1933వ సంవత్సరం వైపు చూడండి ! కడవరి దినాల్లోని స్త్రీలు ఏ విధంగా ఉందురో చెప్పబడెను. ముస్సోలినీ ఎలా అంతమవుతాడో చెప్ప

బడినది. హిట్లర్ ఎంత ఆశ్చర్యకరంగా సమాప్తమగునో చెప్పబడినది. కమ్యూనిజంలోనుండి మూడుశాఖలు ఎలా వస్తాయో చెప్పబడింది. కోడి గ్రుడ్డు ఆకారంలో ఎలా ఆయుధ్ర్యతాలు వస్తాయో చెప్పాను. స్త్రీలు ఏవిధంగా పురుషుల బట్టలు వేసికొందురో చెప్పాను. వారు చివరకు అంజూరపు కచ్చడాల్లాంటివి. తొడుగుకొనే స్థితికి వస్తారని చెప్పాను. ఈనాడు జరిగే నీతిమాలిన విషయాలు చూడండి! చెప్పినవన్నీ మీ నేత్రముల ఎదుటనే జరుగుచున్నవి.

ఈ స్త్రీలు తమజుట్టును దయ్యపు ఆత్మ తమమీద నుండుటవలననే కత్తిరించుకొనుచున్నారను సంగతిని గుర్తించిన ఎంతమేలు? ఎందుకనగా దయ్యము మాత్రమే దేవుని వాక్యమునకు భిన్నముగా ప్రవర్తించుటకు మనుష్యులను రేపును. ఏదెను తోటలో అదే జరిగినది. కాని ఈ జనులు గుర్తించుటలేదు. పెద్ద భక్తిపరుడు దిగొచ్చాడంట అని హేళన చేస్తున్నారు. వాడు చెప్పేది మాకు కాదులే అని మరికొందరంటున్నారు. ఏంచేయాలో నేను చెప్పుట లేదు. గాని దేవుని వాక్యాన్ని మీకు వివరించుచున్నాను. మిమ్మునీ విధంగా జీవింపచేసేది అపవాది అని గుర్తించినచో ఎంతో మేలు!

అయినను వారు క్రైస్తవులుగా పిలువబడు చున్నారు. "నేను చెప్పునది చేయక నన్ను ప్రభువా ప్రభువా అని పిలచుట ఎందుకు?" అని ఆయన ప్రశ్నించు చున్నాడు. వారు క్రైస్తవులు కారు. నేను తీర్పరిని కాను గాని వాక్యం ఏంచెప్తుందో దానినే చెప్తున్నాను.

ఇది అపవిత్రాత్మని మీరు గుర్తించినచో మేలు పొందగలరు. నా జీవితంలో చూచిన స్థలములన్నింటిలో చూచిన జెఫర్‌సన్‌విల్ చాలా అసహ్యమైన దనుకొంటాను. నేనాస్థలంలో దిగంబర స్త్రీలను చూచాను. నేను హాలీవుడ్‌లో ఉన్నాను. అనేక ఇతర ప్రదేశాల్లో ఉండుట జరిగింది. ప్రపంచంలో పలుచోట్ల తిరిగాను. ఎన్నో రకాల మురికిక్రియలు చూచాను. అయితే పారిస్, ఇంగ్లాండ్‌లు ఇట్టి హేయక్రియలకు పుట్టినిల్లు అని చెప్పక తప్పదు.

ఏదో ఒకరోజున ఇంగ్లాండు సముద్ర అగాధంలో మునిగి పోతుందనుకొంటాను. అపవిత్రతత, అవినీతి, జారత్వం అక్కడ విలయతాండవం చేస్తున్నాయి. ప్రపంచంలో అసభ్యతకు అదే కేంద్రం. అంత భయంకరంగా

వాక్యాన్ని ధిక్కరించే వారిని నా జీవితంలో ఎక్కడా చూడలేదు. సత్యాన్ని పూర్తిగా విసర్జించినది.

నేటి దినాల్ని చూడండి ! జుట్టులు కత్తిరించుకొని, పురుషుల దుస్తులు ధరించుకొని, పొగ పీలుస్తూ క్రైస్తవులమని చెప్పుకొంటున్నారు. అపవాది దీనికి కారణమని నీవు గ్రహించావా ? ఆనాటి యూదులవలె నీవును రుజువగుచున్న వాక్యమును నమ్ముటలేదు. నీవు చేసేవన్నీ మంచివే పర్వాలేదని చెప్పే ఈ సంఘశాఖల సిద్ధాంతాలను పట్టుకొని ఎంత కాలం వ్రేలాడెదవు ? నీవు భాషలు మాట్లాడుదువు. క్రిందికి పైకి ఎగురుతావ్. ఆత్మలోనే గానం చేస్తావ్....అబద్ధాలుకూడా చెపుతావ్. క్రైస్తవుడు ఆపని చేయినా ? నేను దెయ్యాలను చూచాను. చెడుపు పుట్టేవారినిచూచాను వారుకూడా భాషలతో మాట్లాడి, తర్జుమాకూడా చేయుచూ, క్రిందికి పైకి ఎగురుచూ, మానవ పుర్రెల్లోంచి రక్తం త్రాగుతూ, ఆత్మీయ నృత్యంచేస్తూ యేసుక్రీస్తు నామాన్ని దూషిస్తున్నారు.

"నేనా సంఘానికి చెందిన వ్యక్తిని" అని నీవు హల్లెలూయాను కలుపుతూ చెప్తావ్. సంఘమంటే నీకు తెలియదు. సంఘమంటే దేవుని వాక్యమే. వాక్యము నిన్ను ఈ రకంగా జీవించమని చెప్పదు.

ఓ గ్రుడ్డి పరిసయ్యులారా ! ఈ బిడ్డలను ఎందుకలా నరకానికి నడిపిస్తున్నారు ? పొట్టకూడుకొరకు మీ సంస్థలు చెప్పినదాన్ని చేస్తున్నారుకదా వేషధారులారా ! సిగ్గులేదా ? మీ ఆచారములను విడిచి దేవుని వాక్యము వైపుకు తిరగండి ! నేటి దినాల్ని గుర్తించండి !

మీ సంఘం పట్టణమంతటిలో పెద్దదని గర్విస్తున్నారుకదా ? మీ సంఘ కార్యక్రమాలు చూచి మురిసిపోతున్నారా ? బైబిలు మిమ్ము ను గూర్చి ఏం చెప్తుందో విను ! మీరు దరిద్రులనియు, దిక్కుమాలినవార నియు, దిగంబరులనియు, గ్రుడ్డివారనియు, నీచులనియు ఎరుగకున్నారు నీ కండ్లకు కాటుకను ఇవ్వవలెనని ఆయన తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాడు. అయినను నీవు గుర్తించుటలేదు.

మతం పేరులోనే సాతాను మోసం చేస్తున్నాడని ఈస్త్రీలు గుర్తించాలి. వాడు ప్రవక్తల యొద్దకు, పరిశుద్ధుల యొద్దకు, చివరకు యేసుక్రీస్తు

వద్దకు కూడా వచ్చాడు. వాడిపని అదే. వీలయితే ఏర్పరచబడినవారిని సహితము వాడు ఈ చివరి దినములలో మోసముచేయునని బైబిలు చెప్పుచున్నది. నీవీ సంగతిని గుర్తించావా?

ఇరుకుమార్గమున ప్రవేశించువారు కొందరే. నోవహు దినములలో ఎనిమిది మంది మాత్రమే రక్షించబడిరి. మనుష్యకుమారుని రాకడలోను అంతే జరుగును. మేం జుట్టు కత్తిరించుకొనినా మా సంఘం ఏమీ మాట్లాడదని చెప్తున్నారు. అవును వారు గ్రుడ్డివారు. జుట్టు కత్తిరించుకొనిన స్త్రీలు ముసుగు వేసికొని ప్రార్థించితే ఏమీ పొరపాటు లేదని మీరంటున్నారు. కాని బైబిలు చెప్పున దేమనగా స్త్రీ తన వెంట్రుకలను కత్తిరించుకొనుట అవమానము. అంతేకాదు స్త్రీకి తనజుట్టు ముసుగు అని వ్రాయబడినది.

నా చెప్పులు విడుచుటకు బదులుగా నా టోపీ విడుస్తానని మోషే చెప్పియుండినచో దేవుని కార్యము అతడు చేసియుండలేకపోయెడివాడు. దేవుడు స్త్రీకి జుట్టు ముసుగు అని చెప్పితే అదే నీవు చేయాలి. టోపీ పెట్టుకొని సంతృప్తి చెందరాదు. వాక్యానికి ఇతర వ్యాఖ్యానాలేమీ చేయకూడదు.

బ్లూ బోయర్‌నుండి వస్తుండగా ఆ అయిదవ వీధిలో బీరుషాపు ముందు "స్త్రీలకొరకు బల్లలు" అను మాటలు కనిపించాయి. నేను నిలబడి పరికించి చూశాను. అట్టి స్థలంలో స్త్రీలు ఉండుట నేనెన్నడూ చూడలేదు. కాని నేడు స్త్రీలకొరకు కూడా బీరుషాపులు తెరువబడినవి.

ఒక స్త్రీ యొక్క అవినీతి వల్లనే లోకానికి పతనం వచ్చినదని గుర్తించారా? చివరకు లోకంకూడా స్త్రీయొక్క అసభ్యతవల్లనే అంతమగును. సంఘము స్త్రీకి సాదృశ్యముగా నున్నది, ఆత్మీయంగా చూచినట్లయితే సంఘమే పెండ్లికుమార్తె.

సంఘంయొక్క అసభ్యతను చూడండి! దేవుడిచ్చుచున్న దర్శనములు యథార్థమైనవి. అవి చెప్పబడిన విధంగా జరుగుట నేను చూచాను మీరును చూస్తున్నారు. నాగూర్చి నా సేవనుగూర్చి అనేకులు వింతగా చెప్పుకొంటున్నారు. ఇది సాతాను పని. యూదులుకూడా ఆ విధంగానే అనుకొన్నపుడు లేఖనములను పరిశోధించుడని యేసు చెప్పెను. అవి మీకు జీవ

మును, నన్నుగూర్చి సాక్ష్యమును ఇచ్చునని ఆయన పలికెను. నా వర్తమానమేమిటో అవి మీకు చెప్పగలవు. మీరు నన్ను నమ్మకపోతే దేవుడు మీకు అనువదించుచున్న మాటలను నమ్మండి.

మా సంఘశాఖలు మాకుండగా నీవు మామీద తీర్పుచేసేదేమిటి? అని మీరనుకొనుచున్నారా? సరే! వాటితోనే ఉండండి! మీ శాఖల ఆచారములనే అనుసరించండి. దేవుని మాటకంటె ఒక మానవుని మాటకే మీరు ప్రాధాన్యమిచ్చుచున్నారన్న మాట.

ఈనాటి సంఘాలు II తిమోతీ 3ను గుర్తించుట లేదు. అంత్యదినాల్లో మనుష్యులు గర్వాంధులును, దేవునికన్న తమసుఖమును ఎక్కువగా ప్రేమించు వారును, పైకి భక్తిగలవారివలె ఉండియు దానిశక్తి నాశ్రయించని వారునుగా ఉందురని ఆ లేఖనభాగంలో వ్రాయబడియున్నది. ఇంటింటికి తిరిగి తమశరీరాశలను తీర్చుకొందురు గాని సత్యమును వినరు. సినిమా తారలనే అనుకరించుదురు గాని నీతిమార్గమును వెంబడించరు. సినిమాల్లో ఏమిచేస్తే వీరును అదే చేస్తున్నారు.

అంత్యదినాల్లో స్త్రీప్రముఖపాత్ర నిర్వర్తించును. ఈశిక్షను తప్పించు కొనినవారే ప్రభువు ఎదుట అందమైన కొమ్మవలె నిలబడగలరు.

ఒకరోజున కొందరాడపిల్లలను చూశాను. చాలా అసభ్యకరమైన దుస్తులు వేసికొని యున్నారు. సగం దిగంబరులుగా చెప్పవచ్చును. చెప్పాలంటే ఈనిన కుక్కకంటె అసహ్యంగ ఉన్నారు. అంతగా దిగజారి పోయిన ఆ సభ్యులు పొడవైన బట్టలు వేసికొనిన ఒకవృద్ధ స్త్రీనిచూచి నవ్వు కొంటూ పోతున్నారు.

ఆ పాత పద్ధతిలో బట్టలు ధరించుకొనిన స్త్రీ సంగతి మీకు తెలియదు. మీకు లేనిది ఆమె హృదయంలో ఏదో ఉన్నది. మీకు మంచి, చెడూ తెలియదు. ఆమెకు సభ్యత అంటే తెలుసు. మీరు ఉయ్యాల్లోనే నీతిని పోగొట్టు కొన్నారు. మీ తల్లిదండ్రులు ఆ విధంగా మిమ్మును పెంచారు. ఈ పాస్టరు మీకనుకూలంగా మాట్లాడు చున్నాడు.

లేఖనములన్నియూ నెరవేరవలెనని యేసు చెప్పెను. ఆ విధంగానే నెరవేరు చున్నవి.

యున్నే యంబ్రేలు మోషే అహరోనులకు వ్యతిరేకంగా నిలిచారు. వారికి సత్యమును గ్రహించు శక్తిలేదు. వారిది భ్రష్టమనసు. వారు తప్పు సిద్ధాంతాలను బైబిలు వ్యతిరేకబోధను ప్రచారం చేసేవారు. మోషే ఏ పని చేయునో ఆ పనినే వారు చేయగలరు. అయితే వారియొక్క సంగతి చివరకు బహిర్గతమయింది. మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి వెలుపలకు తీసికొనిరాగా, ఐగుప్తీయులు మునిగిపోయిరి. మేఘాలలో పెండ్లికుమార్తె సంఘము వెళ్ళిపోగానే మీసంగతి అర్ధమగును. అప్పటివరకు నిశ్చింతగా కూర్చోండి!

వాక్యమంతయూ ఆత్మప్రేరేపణద్వారా వ్రాయబడినదని యేసు చెప్పెను. కాబట్టి వాక్యమంతయూ నెరవేరవలెను.

యెహోవా వాక్కు ప్రత్యక్షమయిన ప్రవక్తలను దైవములని మీరు ధర్మశాస్త్రములో పిలిచారు కదా? మరి నేను దేవుని కుమారుడనని చెప్తుంటే ఎందుకు మీరు నన్ను ద్వేషించుచున్నారు?" అని యేసు వారిని ప్రశ్నించాడు. ఆత్మావేశంద్వారా వ్రాయబడిన లేఖనములన్నియూ నెరవేరవలసియుండగా ఆ గ్రుడ్డివారు దేవుని మాటలను పెడదారి పట్టించి, మానవ కల్పిత సిద్ధాంతాలను నమ్మారు. ఈ రోజున స్త్రీలు, బోధకులు చేస్తున్నదదే. యేసుని మాటను వినకుండా బిషప్పుమాటను వింటున్నారు. డబ్బు సంచులతో పెద్దపెద్ద గుంపుల్ని కొనేస్తున్నారు.

నాకేమైనా పేరు ప్రఖ్యాతులున్నాయేమో చూడండి! ఇక్కడ కూడు కొనిన వారిలో ఈ జెఫర్సన్‌విల్‌కు చెందినవారు బహుకొద్దిమంది మాత్రమే. ఆ బయటి వ్యక్తులను తీసివేసినచో నాకు పదిమందికన్న ఎక్కువమంది ఈ స్థలంలో ఉండరు. చాలా చిన్న గుంపు. కాని దేవుడు ఈ దేశంలోని అన్ని మూలలనుండి జనులు కూటాలకు హాజరయేటట్లు ప్రేరేపిస్తున్నాడు. అన్ని మూలలలోనివారు కూడుకొనుచున్నారు. ఆమేన్!

సంధ్యాసమయంలో చక్కని వెలుగుండును.

సంధ్యాకాంతిని వారు గుర్తించుటలేదు. బైబిలు చెప్పిన విధముగా నిజంగా గ్రుడ్డివారయ్యారు.

నలుబదిఏండ్లక్రితంనుండియే రష్యా ప్రపంచంలోను, సైన్యంలోను ఒక ప్రముఖ స్థానాన్ని సంపాదించుట జరిగింది. మొదటి ప్రపంచయుద్ధ కాలంలో రష్యా నెవ్వరూ పట్టించుకొనలేదు. ఆ దేశపు జనులు కుడి ఎడమలు తెలియని అనాగరికులుగా ఉండేవారు. అయితే వాక్యం ప్రకారం ఆదేశం తన స్థానాన్ని గుర్తించినది. ఈ కమ్యూనిజ కూటమి ఎట్లా ఏర్పడుతుందో నేను ఎప్పుడో ప్రవచించాను. ఇపుడా దేశం శాస్త్రీయరంగంలో అగ్రగామిగా పురోగమిస్తోంది.

ఆరువేలక్రిందటి మానవుడుకూడా ఈనాటి మానవునకున్న నిగూఢ శక్తులనే కలిగియుండెను. కాని గుర్రపు బగ్గీలో ప్రయాణంచేసిన మానవుడు ఈనాడు అంతరిక్షంలోనికి వెళ్ళకలుగుచున్నాడు. పూర్వకాలపు మానవుడు తన ఈలోక గృహంలోనుండి పరమందున్న దేవునితో సంబంధంకలిగి యుండెడివాడు. కాని నేటి మానవుడు దేవుని నమ్మట మాని తనను తానే నమ్ముకొనుచున్నాడు.

వాషింగ్‌టన్‌లో ఒక మూర్ఖురాలు ఈవిధంగా అన్నదట. "మనకు సైన్యం, నావికాదళం ఉన్నంతకాలం ఆపాతయెహోవా మనకవసరంలేదు." ఆ స్త్రీపేరు ముర్రే. అయితే నేను చెప్పేదేమిటంటే మన కెన్ని ఉన్నప్పటి కిని యెహోవా లేనిచో ఏమీ లేనట్లే. సైన్యం కూలిపోవును, నావికాదళం అగాధ జలాల్లో మునిగిపోవును కాని యెహోవా నిత్యము నిలిచియుండును నేను ఆయనలో పాలిభాగస్థుడనయితే నేనును నిత్యము నిలిచియుందును. నాలో ఏమియూ లేదు కాని ఆయన ఏర్పాటే. ఆయనలేని నాకు మరణమే మేలు. రాజ్యములు లేచును కూలిపోవును. యెహోవా ఎన్నడూ కదల్చ బడడు. యుగములన్నిటను ఆయన ఉన్నాడు. రోమాకూలిపోయింది. ఐగుప్తు పతనమయింది. మరెన్నో రాజ్యాలు మట్టిలో కలిశాయి కాని యెహోవా నేటికిని నిలచియున్నాడు ! ఓ ! హల్లెలూయా !

ఇశ్రాయేలు తన స్వదేశమునకు చేరిన రీతిగానే రష్యా తన స్థితికి చేరుకొన్నది. బూరల పండుగకై దేవుడు ఇశ్రాయేలును తన స్వభూమికి రప్పించాడు. ఆ విధముగానే రష్యా ప్రవచనపు నెరవేర్పునకై కమ్యూని జంతో నింపబడినది.

గుర్రపు బగ్గీలమీద ప్రయాణం చేసిన మానవునికి దేవునిపట్ల నమ్మక ముండేది. కాని గత 75 సంవత్సరాలనుండి మానవునికి దేవునిలో నమ్మకం బొత్తిగా లేకుండా పోయింది. అమెరికా రాజ్యాంగ రచయితలు అన్నివిష యాలలోను దేవునికి ప్రాధాన్యమిస్తూ రచించారు. అయితే ఇపుడు అసలు దేవుని పేరునే మరచిపోయారు. వీరు తమ సైన్సు జ్ఞానంలోచిక్కుకుపోయి అంధులయ్యారు. ప్రపంచమంతా బైబిలును విసర్జించింది. జనులందరూ దేవునినుండి దూరంగా తొలగిరి. అయితే ఈ జనుల మధ్యలోనుండి, సంఘ శాఖల మధ్యలోనుండి వేదాంతపాఠశాలల్లోనుండి దేవుడు తన ప్రవక్త మాట ద్వారా పెండ్లికుమార్తెను బయటకు తీసి రూపము ఏర్పడువరకు చెక్కు చున్నాడు. ఆ విధముగా చేయుదునని ఆయన పలికెను.

ఒకప్పుడు తాము నమ్ముకొనిన దేవునిని ఇపుడు తమ సైన్సుజ్ఞానము వలన, మానవ తెలివితేటలవలన మోసపుచ్చబడి విడిచిపెట్టబడిరి. మన చిన్న బిడ్డలు పాఠశాలల్లోకూడా దేవునిగూర్చి వినకుండా చేశారు. "దేవునిని మేము నమ్ముచున్నాం" అను మాటను ఇంతకు మునుపు డాలరు నోటుపై చూచే వారము. కాని ఇపుడు ఆ మాటను కూడా తీసివేశారు. పతాక వందనములో నుండి కూడా దేవుని మాటలను తొలగించారు. "దేవుని ఆధిపత్యము క్రింద నున్న దేశము" అను మాటనుకూడా జెండాపై నుండి తీసేశారు.

వాగ్దానము ప్రకారము స్వదేశమునకు తీసికొని రాబడిన ఇశ్రాయేలు గతపాతికేండ్లనుండి కొంత గుర్తింపును చూచింది. వారొక దేశముగా ఏర్పడుట వారికొక అద్భుతమే. అన్నివిధాలా వారు శ్రమననుభవించారు. అయితే వారు ఎందుకు స్వదేశమును చేరారో తెలియదు.

రష్యా ఎందుకు తలెత్తింది? ఇతరదేశాలు ఎందుకు పునరుజ్జీవింప బడినవి? మానవుడెందుకి శాస్త్రవిజ్ఞానంలో ముందంజవేశాడు? మూడువందల సంవత్సరాలకిత్రితం ఒకఫ్రెంచ్ శాస్త్రవేత్త ఒకనిర్ణీతవేగంలో ఒకబంతిని భూమికడ్డంగా దొర్లించి చూచి, బంతి బరువునుబట్టి వేగాన్ని లెక్కచూచి, ఆ ప్రకారమే మానవుని బరువుకు గంటకు ముప్పదిమైళ్ళ వేగాన్ని నిర్ణ యించి, భూమ్యాకర్షణ శక్తినిబట్టి మానవుడు అంతకన్న వేగం ఎట్టి పరిస్థి తుల్లోను వెళ్ళజాలడను సూత్రాన్ని నిర్ధారించాడు. అయితే ఇపుడు చూడండి!

గంటకు 17వేల మైళ్ళు వెళ్ళిపోతున్నాడు. ఇంకనూ ఆ వేగాన్ని అధిగమించవలెనని ప్రయత్నాలు చేస్తున్నాడు. మానవుడు తన శక్తిని గుర్తించాడు.

సంఘము యేసుక్రీస్తను బండమీద నిలబడి యుండాలి. ఎవరేమి చెప్పినను, వాక్యమును, ఆ కాలపు వర్తమానమును గుర్తించి దానితోనే నిలచి యుండాలి. లూధర్, వెస్లీకాలంలోని వర్తమానమును వినినవారు ఇపుడు ఆచారపు క్రైస్తవులుగా మారిపోయాడు.

ఏదో ఒక పని ఇశ్రాయేలు తన స్వదేశం చేరుకొనినదని గత పాతికేండ్లలో గుర్తించినది. వారు తిరిగి సమకూర్చబడెదరని ప్రవచనమున్నది. హోషేయ ఆ విధంగా పలికెను. ఆ మాటలను దైవ సహాయంతో అర్ధం చేసికొన్నాం.

ఈ సమయంలోనే పెండ్లికుమార్తె సంధ్యావెలుగును గుర్తించుట మొదలయినది. పెంతెకోస్తు ఒకసంస్థగా మారిపోయింది కనుక జనులు అందులోనుండి వెలుపలకు వచ్చేస్తున్నారు, నీవీసంగతిని గుర్తించాలి! సాతాను ఈ సంగతిని గుర్తించినది. స్త్రీలను, సంఘాలను, జనులను చెరిపివేయు సమయం ఇదేనని గుర్తించినది. దేవుడుకూడా భూమిమీద కొందరు ముందు నిర్ణయించబడిన జనులు ఉన్నారని గుర్తించెను. వారే జీవమునకు అర్హులు. ఆయన తన వర్తమానమును పంపించు సమయమిదేనని గుర్తించెను. జనులుకూడా ఈ విషయాలను గుర్తించుచున్నారు. సాయంకాల వెలుగును వధువుకాలం గ్రహించుచున్నది.

ఆ దినమున పంపబడిన వర్తమానికులను సొదొమ వారు ఆ దినమున గుర్తించి యుండినచో నాశనమును తప్పించుకొనెడివారేగదా। ఈరోజున కూడ ఆపట్టణము నిలిచి యుండేది. అబ్రహాము గుర్తించిన రీతిగాఆపట్టణము కూడా గుర్తించియుండ వలసినది. ఒక వాగ్దాన కుమారుడు రానైయున్నాడని అబ్రహాము గుర్తించెను. తానును శారాయు వృద్ధాప్యములో నున్నందున ఏదో మార్పు తప్పక జరుగునని గుర్తించెను. హృదయాలోచనలను వెలుపలికి తేకలిగిన ఎలోహిం....అనగా ప్రభువును శరీరధారిగా చూచిన అబ్రహాము ఆశీర్వచనమును పొందెను. దేవుడు అబ్రహాము ఇచ్చిన నీళ్ళ

త్రాగి, రొట్టెతిని కొంతసేపు అచట నిలిచియుండెను. మానవ శరీరంతో దేవుడువచ్చి మాట్లాడుచుండెనని అబ్రహాము గుర్తించెను. అతని కివ్వబడిన గురుతును అతడు గుర్తించి దీవెన పొందెను. సొదొమ తన దినమును గుర్తించనందున కాలిపోయెను. ఆ దినమున నుండిన రీతిగానే మనుష్య కుమారుడు ప్రత్యక్షమగు దినమునను ఉండునని యేసుచెప్పెను.

సంఘము తన దినమును గుర్తించుటలేదు. పాలస్తీనాకు దూసుకొనివచ్చిన ఇశ్రాయేలువలెనె, విశ్వసంఘ సమితిలోనికి సంఘం కలిసిపో పరుగిడుచున్నది. ఎందువలన ? తన దినమును గుర్తించనందున జనులారా ! దానిలోనుండి వెలుపలకు రండి ! దాని పాపంలో పాలిభాగస్థులు కాకుడి ! మీ జీవితములను దక్కించుకొనుటకై పారిపొండి ! లేనిచో మృగపు ముద్ర మీకొరకు కాచుకొనియున్నది. అపవిత్రుడు ఇంకా అపవిత్రుడుగా నుండును. పరిశుద్ధుని ఇంకను పరిశుద్ధునిగా ఉండనిమ్ము. నీతిమంతుడు ఇంకనూ నీతిమంతుడుగా నుండును. జుట్టులు పెంచుకొని, జుట్టులు కత్తిరించుకొని, రంగులు పూసుకొని, పురుషబట్టలు వేసికొని ఇంకా మురికిలో వారిని జీవించనిమ్ము ! నీవు పరిశుద్ధునిగా, నీతిమంతునిగా ఉండవలసిన వాస్తవమును గుర్తించుము ! దేవుని కుమారుడు ప్రత్యక్షము కానున్నాడు. వాక్యమును తృణీకరించు వానిని ఇంకా తృణీకరించువానిగానే ఉండనిమ్ము శిరస్సయిన క్రీస్తును సిగ్గుపరచువారిగానే ఈ స్త్రీలను జీవించనిమ్ము !

వాగ్దానదేశము చేరిన ఇశ్రాయేలువలెనె సంఘము తన దినమును గుర్తించుటలేదు. ఆ దేశం ఎట్లు చేరినదో దానికి తెలియదు. అంతా అనుకోకుండా హఠాత్తుగా జరిగిపోయింది. ఏదో లోకశక్తి దానిని అక్కడకు తీసికొనివచ్చింది. ఆ విధమైన లోకశక్తియే సంఘమును ఐక్యసంఘసమితి లోనికి త్రోసేస్తుంది. కాని దేవుని శక్తిజనులను పెండ్లికుమార్తె లోనికి తీసికొనిపోవును. లోక బలానికి దేవుని బలానికి తేడా అదే. దేవుని శక్తియగు వాక్యము పెండ్లికుమార్తెను మహిమలోనికి ఎత్తికొనిపోవును.

ఓ జనులారా ! మీ దినమును గుర్తించండి ! సొదొమను ఒక గురుతుగా దేవుడు నీకిచ్చి హెచ్చరించుచున్నాడు. నీ సంఘపరిస్థితికూడా సొదొమ స్థితివలెనె యున్నది.

ఈ దినాల్లో ఏమి జరుగుననని దేవుడు చెప్పెనో జాగ్రత్తగా వినండి ! లేఖనములన్నియూ నెరవేరుచున్నవి. ఈ దినమునకై చల్లబడిన వాక్య విత్తనమును ఆయన తన పరలోక వెలుగుద్వారా పక్వమునకు తెచ్చునని వాగ్దానము చేసెను. బైబిలు విత్తనమై యుండెను. వెలుగు లేనిచో విత్తనము ఫలించక క్రుళ్ళిపోవును. సరయిన నేలలో సరయిన వెలుగులో పడిన విత్తనమే పక్వస్థితికి వచ్చును. అంత్యదినములలో సంధ్యావెలుగులో ఆ విత్తనమును పండించుదునని ఆయన వాగ్దానము చేసెను. విత్తనము జల్లబడినది. నీతిసూర్యుడు తన శక్తిని అనేక విధములుగా మీ ఎదుట రుజువు చేయుచూ విత్తనమును పక్వపరచుచున్నాడు. నీ దినమును నీవు గుర్తించు!

ధనవృద్ధితో గ్రుడ్డిదయిన ఈలోకజ్ఞానపు లవొదికయ తన మధ్యలో నుండి వాక్యమును తీసివేసినది. వారివారి కాలమునకు నిర్ణయించబడిన వర్తమానములను దేవుని ప్రవక్తలు తీసికొని వచ్చినపుడు ముందుగా నిర్ణయించబడినవారు, అనగా బావిరొద్ద స్త్రీ, నతానియేలు, గ్రుడ్డివాడగు బర్తొలొమయి, పేతురు తదితరులవంటివారు వెంటనే గుర్తించారు. తండ్రి వాగ్దానముచేసిన కార్యములు నేను చేయనిచో నన్ను నమ్మవద్దని ఆయన సవాలు చేసెను. నన్ను నమ్మనిచో నేనుచేయు కార్యములను నమ్ముడి. అవి నన్నుగూర్చి సాక్ష్యమిచ్చునని ఆయన పలికెను. గ్రహించారా ? వారి దినములను గుర్తించిన స్త్రీ పురుషులు క్షేమముగా యాత్ర చేసిరి.

ఓ పెంతెకోస్తుశాఖా ! ఈ దినాన్ని నీవెందుకు గుర్తించుటలేదు ? క్రీస్తురాకడను వెల్లడిచేయు సాయంకాలపు వెలుతురు అక్కడే యున్నది. మనం కడవరకొచ్చాం ! నీ దినాన్ని గుర్తించావా ?

"మేమిది చేస్తాం, అది చేస్తాం, ఆరోజు త్వరలో రాబోతోంది" అని పెంతెకోస్తువారు దేవునికి మహిమ చెప్తూ గంతులేస్తున్నారు. చూడండి ! వారు కేవలం నోటిమాటలు పలికేవారే !

ఒక దేశమును లేక సర్వలోకమును రక్షించుటకై ఒక్క మానవుడు మరణించుట అంగీకార యోగ్యమగు విషయమేగదా ! అని ఒకసారి కయప అన్నాడు. ఆతడా విధముగా చెప్పుటకు కారణమేమనగా ప్రధాన యాజకుడు గాబట్టి ! తానేమి చెప్పుచున్నాడో తెలిసుకుండానే ప్రవచించాడు. ఏ దేవుని

కయితే రోజూ ఆరాధన జరిపించుచున్నాడో ఆ దేవునిని, ఆ వాక్యసత్యమును గుర్తించలేకపోయాడే. ఈరోజునకూడా అదే ! ఏదో గొప్పసంఘటన జరుగు కాలం వచ్చునని ఎదురుచూస్తున్నారు !

నేనొకరి కూటాలకు వెళ్ళాను. ఆ సమయంలో బోధకులులేచి "ఇదిగో పెద్ద ఉజ్జీవం రాబోతోంది ! దేవుని హస్తం భూమిమీద బలంగా పనిచేయ బోతోంది" అంటూ అరుస్తున్నారు. వారా మాటలయితే పలుకుచున్నారు గాని దానినిగూర్చి వారికేం తెలియదు. కయపవలెనె ఈ క్రైస్తవ బోధకు లును అప్రయత్నంగా ఈమాటలు పలుకుచున్నారుగాని వారివద్దకు పంప బడిన వర్తమానాన్ని తృణీకరించుచున్నారు.

వివాదమునకు తావులేని వాక్యసత్యములను దినములు, వారములు తరబడి వివరించుకొనుట జరుగుతోంది ! గ్రుడ్డివారు ఈసంగతులను గుర్తిం చుటలేదు. వారిని ఆవిధంగానే ఉండనీయుడి ? గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి దారిచూపించుచూ నడిపిస్తుంటే ఇద్దరూ కలిసి గోతిలో పడెదరని యేసు చెప్పెను. ఎప్పుడు ఎక్కడ పడెదరో నాకు తెలియదు కాని ఆ పడేరోజు సమీపంలో ఉంది.

సాతాను నన్నిపనిచేయకుండా ఆపాలని సతమతమవుతోంది. ఒక రోజు నేనెంతగా గోజాడినప్పటికిని ప్రభువువద్దనుండి వాక్యాన్ని పొందలేక పోయాను. ఏం చెప్పాలో నాకు తెలియలేదు. ఒక్క లేఖనభాగంకూడా నా మనస్సులో లేదు. ఆ తరువాత వర్తమానం నాకు రానారంభించింది. అప్పుడు సాతాను నాతో "నీవు చాలా బాధపడ్తున్నావ్‌కదా ? అవును ! నీ ఆరోగ్యం బాగోలేదు. నీవసలు ఈరోజు ప్రసంగించలేవు. నీవసలు నిలబడే స్థితిలోలేవు. జబ్బుతో నున్నావ్ !" అని నానామాటలు చెప్పి బెదరించింది.

ఈ సందర్భంలో నాకొక చిన్న కథ గుర్తుకొచ్చింది, ఒక పేదవ్యక్తి ఉండేవాడు. ఎవరూ అతనిని పట్టించుకోరు. అయితే ఒకరోజున బయటకు వచ్చిన ఆ దేశపురాజు ఒక ప్రాముఖ్యమగు ఉత్తరంవ్రాసి దానిని ఆలస్యం చేయకుండా రాజభవనంలోని పంపవలసి వచ్చింది. రాజుగారు ఆ ఉత్తరం పట్టుకొని చూస్తున్నారు. ఎవ్వరూ కనపడుటలేదు. అంతలో ఈ పేదవ్యక్తి అటు పోతున్నాడు. వెంటనే రాజుగారు ఆతనిని పిలచి ఈ ఉత్తరం రాజ

భవనంలోనికి తీసికొనివెళ్ళి అందులో వ్రాయబడిన కార్యక్రమమును వెంటనే జరిగించమని రాజుగారు ఆజ్ఞఇచ్చుచున్నారని చెప్పు ! ఇదిగో నా రాజదండము ! దీనిని నీవు చేతిలో పట్టుకొనినచో ఎవ్వరూ నిన్ను అడ్డగించరు. నిన్ను నేను పంపానని ఈ రాజదండంచూచి గుర్తించెదరు'' అని చెప్పారు.

ఆ వ్యక్తి ఎందుకూ పనికిరానివాడే ! ఎవరూ అతన్ని లక్ష్యపెట్టరు. గాని ఈ రాజదండాన్ని అతని చేతిలో చూడగానే రక్షక భటులు అతనిని వెంబడించి మార్గం సిద్ధం చేశారు. ఎందుకనగా అతడు రాజుయొక్క వర్తమానికుడు !

సాతానా ! నాదారి కడ్డం రాకు ! నావద్ద రాజుయొక్క వర్తమానమున్నది. నేను ముందుకు వెళ్ళితీరెదను !

ఒకసారి సమాధానాధిపతిని సిలువవేసి సమాధిలోపెట్టి ముద్రలు వేశారు. మూడు రాత్రులు, పగళ్ళు మరణం ఆయనను పట్టుకోకలిగింది. ఆ పునరుద్ధాన దినాన ఆయన తన రాజదండమును చేతపట్టుకొని ''మరణమా ! సమాధీ ! నాకు మార్గం ఇవ్వండి ! అడ్డం లే ! నేను రాజ వర్తమానికునిని ఈ పునరుద్ధానాన్ని నేను అందరికీ తెలియచేయాలి. నేను పునరుద్ధానమును జీవమును'' అని పలుకగానే గడగడ వణికి చచ్చాయి. హల్లెలూయా !

ఈ మాటలు నాకెంతో ఆరోగ్యానిచ్చాయి. ఇది మహారాజు వర్తమానం బూరధ్వనిని వినుటకై మనమంతా పిలువబడితిమి. దేవుని కడబూర మ్రోగబోతోంది. ఇక సమయంలేదు ! స్నేహితులారా ! గుర్తించండి !

ఆయన యూదుల్ని ప్రోగుచేశాడు ! మూడవ దినమున నేను వారిని సమకూర్చెదనని ఆయన వాగ్దానము చేసిన రీతిగానే, 2700 సంవత్సరాలు గతించిన తరువాత ఆయనా కార్యాన్ని చేసెను. వారి మధ్యకు ఇద్దరు హెబ్రీ ప్రవక్తలు వచ్చి జీవమార్గమును తెలియ చేసెదరు.

స్వీడన్నుండి వచ్చిన లెవి పెత్రుస్ సహోదరుడు నాతో, యూదులు దేనిని నమ్మకపోయినా ప్రవక్తలను నమ్ముదురని అన్నాడు అయితే ఇది నాకొక అవకాశమే అనుకొన్నాను. నేను వారివద్దకు వెళ్ళి క్రొత్తనిబంధన

చదువదామని ఉద్దేశించాను. సహో॥ లెవి కొన్ని మిలియనుల క్రొత్త నిబంధనలను వారికి పంపించాడు. ఆ స్వదేశం ఏరిన యూదులు ప్రవక్త యొక్క సూచనను, లేక ఆశ్చర్య కార్యమును బట్టి మెస్సీయాను నమ్ముదుమని అంటారు.

ఇదొక మంచి అవకాశమని సహో॥ లెవి పిత్రుస్‌కూడా నాతో అన్నాడు సహో॥ అర్గన్ బైర్టిట్‌కూడా నీవు వెళ్ళి ఒక్క అద్భుత కార్యాన్ని యేసు నామము పేరట చేసినట్లయితే ఇశ్రాయేలీయులు ఆశ్చర్య చకితులగుదురని నాతో చెప్పాడు. వెళ్ళి ప్రవక్తయొక్క గురుతును వారికి చూపించమని చెప్పారు.

ప్రభువా ! నేను సిద్ధంగా ఉన్నానని చెప్తూ విమానంలోనికి అడుగు పెట్టాను. విమానం కైరోలో ఆగింది.

అప్పుడు పరిశుద్ధాత్ముడు నాతో "ఇది నీవు వెళ్ళవలసిన స్థలంకాదు ఇది నీ సమయంకాదు. నీ విక్కడనుండి తిన్నగా ఇండియా వెళ్ళు ! ఇంకెక్కడికీ వెళ్ళవద్దు ! ఇండియా వెళ్ళు ! అని చెప్పాడు.

ప్రభువా ఏమిటిది ? అని ప్రశ్నించాను. ఆయన నాకంతా తెలియ చేశాడు. అంతా వాక్యం ప్రకారం జరగాలి. అంతేకాదు ప్రవక్తలందరూ ఒక్కటే. అన్యులని, యూదులని భేదంలేదు. లేఖనముల ప్రకారం మోషే, ఏలియాలు రావాలి. అంతేకాకుండా సంఘం ఇంకా ఎత్తబడలేదు. అంతా వాక్యం ప్రకారమే జరగాలి ! అన్నీ నెరవేరాలి. అప్పుడే ఈ ప్రవక్తలు వారిమధ్య సూచకక్రియలు చేతురు.

ఒక్క దినములోనే ఇశ్రాయేలు దేశం పుట్టినది. వాక్యం నెరవేరును ! సంధ్యాదీపములు ప్రకాశించుచున్నవి ! మనం చివరి దినాల్లో నున్నాం ! మనం తలంచుదానికన్న ముందే జరుగవచ్చు ! తలుపు మూయబడును. బయటనున్నవానిని ఇంకా బయటే ఉండనిమ్ము ! లోపల నున్నవానిని ఇంకా లోపలకు రానిమ్ము ! సమయాన్ని గుర్తించండి !

నా ప్రియజనులారా ! ఇక్కడ నిలబడియున్న చదువులేని వేదాంత డిగ్రీలేని, మోటువ్యక్తిని చూడకండి ! రుజువగుచున్న దేవుని వాక్యంవైపు చూడండి ! ఇం సంధ్యాసమయం !

ఓ సోదరీ ! నీ జుట్టును పెరగనీ ! ఆ అసహ్యమగు బట్టలు తీసెయ్. సిగరెట్లు అవతలకు విసిరెయ్ ! అపవిత్రుడు ఇంకా అపవిత్రుడుగాను, నీతి మంతుడు ఇంకా నీతిమంతుడుగాను ఉండు రోజు రాబోతోంది. బయట వారు బయట, లోపలవారు లోపల ఉండేసమయం వచ్చేస్తోంది. నీతి మంతుడు రక్షింపబడుటేదుర్లభమయితే పాపులు, నిర్దేవులు ఎక్కడ నిలువ బడగలరు ? తలలు వంచుదం;

దేవా ! నీ కన్ని సంగతులు తెలియును. నీవే పరమ కమ్మరివి. ప్రతి పాత్రను నీవు మలచి యోగ్యులనుగా చేయుము ! నీ దీన సేవకునిగా నేను మృతులకు, సజీవులకు మధ్య నిలువబడి సొదొమనుండి బయటకు రమ్మని ప్రతిమాలుచున్నాను. మేమెటువంటి మురికివారమైనప్పటికిని నీవు మమ్మును హిమమువలె తెల్లగా చేయగలవు. సాతాను చేతిలో కీలుబొమ్మ లుగా నుండిన మమ్ము నీ దాసులనుగా చేయుము ! ఈ దినమునుండి నిన్ను మేము చేర్చుకొని విశ్వాసముతో జీవించుటకు సహాయముచేయుము యేసుక్రీస్తు నామములో వీరిని నీకు సమర్పించుకొను చున్నాను— ఆమేన్ ! తలలువంచి ఈ పాట పాడుకొందము;

"యేసునామమును నీతో కొనిపొమ్ము
ప్రతి ఉరిని తప్పించు కేడెమదియే
శోధనలు నిన్ను చుట్టు ముట్టినపుడు
ప్రార్ధనలో ఆ పరిశుద్ధ నామము నూదుము"

# నీ దినమును, దాని వర్తమానమును, గుర్తించుట

(*Recognizing Your Day And Its Message*, Vol. 5 No. 1)

This Message by Brother William Marrion Branham, delivered in English on July 26, 1964, in Jeffersonville, Indiana, U.S.A., was originally taken from the magnetic tape recording and printed unabridged by Voice of God Recordings. This Telugu translation was printed by:

VOICE OF GOD RECORDINGS

P.O. Box 950, Jeffersonville, Indiana, U.S.A. 47131

# Copyright notice

All rights reserved. This book may be printed on a home printer for personal use or to be given out, free of charge, as a tool to spread the Gospel of Jesus Christ. This book cannot be sold, reproduced on a large scale, posted on a website, stored in a retrieval system, translated into other languages, or used for soliciting funds without the express written permission of Voice Of God Recordings®.

For more information or for other available material, please contact:



VOICE OF GOD RECORDINGS

P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.

www.branham.org